గొప్ప చారిత్రక వారసత్వం నుంచి ఆవిర్భవించిన పల్నాడు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రాక మునుపు వరకు వెనుకబాటుకు గురైంది. సాగర్ రాకతో పల్నాడు వెల కట్టలేని మాగాణి అయ్యింది. మిర్చి, పత్తి లాంటి వాణిజ్య పంటలు మదినిండుగా పలకరిస్తున్నాయి. నాపరాయి, సిమెంటు రాయి క్వారీలు ఉండడంతో సిమెంటు పరిశ్రమలకు పల్నాడు నెలవుగా మారింది.

- చారిత్రక ప్రత్యేకత కలిగిన మాచర్ల నియోజకవర్గం
- ఆంధ్ర భారతంగా పల్నాటి చరిత్ర
- చెన్నకేశవుని ఆశీస్సులతో విరాజిల్లుతున్న ప్రాంతం
- బ్రహ్మనాయుడు చాపకూడు సిద్ధాంతంతో సామాజిక న్యాయం



చారిత్రక వారసత్వం మాచర్ల సొంతం

మాచర్ల: ఆంధ్ర కురుక్షేత్రంగా భావించే పల్నాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. పల్నాటి చరిత్రలో మాచర్లకు ప్రత్యేక స్థానం ఉంది. కీ.శ.1182లో పల్నాటి యుద్ధంగా పేరొందిన దాయాదుల పోరు మాచర్ల - గురజాల మధ్య జరిగింది. పల్నాటి హైహయ వంశంతో పాటు తీరాంధ్రలోని రాజవంశాలన్నింటినీ బలహీనపరచి కాకతీయ సామ్రాజ్య విస్తీర్ణానికి మార్గం ఏర్పడింది. హైహయ రాజుల కాలంలో గొప్ప చెరువు వుండేదని, దాని మధ్యలో మహాదేవి ఆలయం ఉండటం వల్ల ఈ ప్రాంతానికి మహాదేవి చర్ల అనే పేరు ఉండి.. వాడుకలో మాచర్లగా రూపాంతరం చెందిందని చరిత్ర చెబుతుంది. తర్వాత కాలంలో బ్రహ్మనాయుడు, మలిదేవరాజులకు పల్నాటి రాజ్యంలో కొంత భాగం ఇప్పించి గురజాల నుంచి విడిపోయి మాచర్ల రాజధానిగా చేశారు. బ్రహ్మనాయుడు చాపకూడు సిద్ధాంతంతో చారిత్రక సామాజిక న్యాయానికి నాంది పలికారు.

నియోజకవర్గ స్వరూపం..

మాచర్ల సమీప గుంటూరుకు 110 కి.మీ... జిల్లా కేంద్రం నరసరావుపేటకు వాయవ్య దిశలో 80 కి.మీ. దూరంలో ఉంది. నియోజకవర్గం గతంలో మాచర్ల పట్టణం, మాచర్ల రూరల్, దుర్గి, కారెంపూడి, రెంటచింతల, వెల్దుర్తి ఉండగా అంతకుముందు రెంటచింతల మండలంలోని కొన్ని గ్రామాలు గురజాల నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజన ఆ గ్రామాలన్నీ.. మాచర్ల నియోజకవర్గ పరిధిలోకి వచ్చాయి. నియోజకవర్గంలో తూర్పున కారెంపూడి, పడమరన మాచర్ల మండలం, ఉత్తరంలో రెంటచింతల, దక్షిణంలో వెల్దుర్తి మండలాలు, ఉమ్మడి గుంటూరు జిల్లాలో సరిహద్దులుగా ఉన్నాయి.

మాచర్ల నియోజకవర్గానికి తెలంగాణ సరిహద్దుగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు, విజయపురిసౌత్ అంతర్భాగం. అదే విధంగా వెల్దుర్తి మండలంలో దావుపల్లి అనే ఊరుతో పల్నాడు జిల్లా ముగుస్తుంది. కారెంపూడి నుంచి ఒక వైపు గురజాల, వినుకొండ నియోజకవర్గాలు, రెంటచింతలకు సరిహద్దులో కృష్ణానది పరీవాహక ప్రాంతాలుగా ఉన్నాయి.

తలమానికం..చరిత్రాత్మకం

- తలమానికంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయం, బ్రహ్మనాయుడు, పల్నాటి నాగమ్మ, చరిత్రలో ప్రాముఖ్యత సంతరించుకున్న నియోజకవర్గం మాచర్ల.
- మాచర్ల నియోజకవర్గంలో ఇక్ష్వాకులు విజయపురి సౌత్‌ను రాజధానిగా చేసుకొని పరిపాలించారు. అదే విధంగా నాగార్జున సాగర్ సరిహద్దులో ఆచార్య నాగార్జునుడు స్థాపించిన బౌద్ధ విశ్వవిద్యాలయం, పర్యాటక కేంద్రంతో పాటు, దుర్గి శిల్ప కళా కేంద్రాల వల్ల భారతదేశ వ్యాప్తంగా మాచర్ల మున్సిపాలిటీకి గుర్తింపు ఉంది. ఇది పుల్లరి ఉద్యమం చేసిన కన్నెగంటి హనుమంతు జన్మించిన ప్రాంతం.
- జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులు మాచర్లలో నివాసమున్నారు. మాచర్ల పట్టణం 1983లో మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది.

రాజకీయ పోరు..

- 1955లో మాచర్ల నియోజక వర్గంగా ఏర్పడినప్పటి నుంచి 15 సార్లు ఎన్నికలు జరిగాయి. మొట్ట మొదట ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధులు సీపీఐ పార్టీ తరపున మందపాటి నాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రంగమ్మపై 2271 ఓట్లతో విజయం సాధించాడు.
- 1962 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం కేశవనాయకుడు గెలుపొందారు.
- 1967లో వెన్నా లింగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థి జూలకంటి నాగిరెడ్డిపై కేవలం 80 ఓట్ల మెజార్టీతో గెలిచారు.
- 1972 ఎన్నికల్లో మరోసారి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన జూలకంటి నాగిరెడ్డి ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి వెన్నా లింగారెడ్డిపై 11,169 ఓట్లతో విజయం సాధించారు.
- 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా నారపరెడ్డి, జేపీ అభ్యర్థి కర్పూరపు కోటయ్యపై పోటీ చేసి 5,392 ఓట్లతో గెలుపొందారు.
- 1983లో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన కొర్రపాటి సుబ్బారావు సమీప కాంగ్రెస్ అభ్యర్థి చల్లా నారపరెడ్డిపై 26,166 మెజార్టీతో విజయంతో సాధించారు.
- 1985లో కాంగ్రెస్ తరపున నట్టువ కృష్ణమూర్తి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వట్టికొండ జయరామయ్యపై 1,704 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
- 1989లో తెలుగుదేశం అభ్యర్థిగా నిమ్మగడ్డ శివరామకృష్ణ ప్రసాద్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అయిన నట్టువ కృష్ణమూర్తిపై 4,777 ఓట్లతో గెలుపొందారు.
- 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా పిన్నెల్లి సుందరరామిరెడ్డి పోటీ చేయగా ఆయనపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కుర్రి పున్నారెడ్డి పోటీ చేసి 6,474 ఓట్లతో గెలుపొందారు.
- 1999లో టీడీపీ అభ్యర్థిగా జూలకంటి దుర్గాంబ పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పిన్నెల్లి లక్ష్మారెడ్డి పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి జూలకంటి దుర్గాంబ 1,951 ఓట్లతో విజయం సాధించారు.
- 2004లో కాంగ్రెస్ అభ్యర్థి పిన్నెల్లి లక్ష్మారెడ్డి టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిపై 30,666 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
- 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన సమీప ప్రత్యర్థి టీడీపీ తరపున పోటీ చేసిన జూలకంటి బ్రహ్మారెడ్డిపై 9,785 ఓట్లతో విజయం సాధించారు.
- వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం తరువాత 2012లో జరిగిన ఉప ఎన్నికలు ఆ పార్టీ తరపున పోటీ చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి టీడీపి అభ్యర్థి చిరుమామిళ్ళ మధుబాబుపై 15,479 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.
- 2014 సాధారణ ఎన్నికల్లో మూడోసారి పోటీ చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి టీడీపీ అభ్యర్థి కొమ్మారెడ్డి చలమారెడ్డిపై 3,535 ఓట్లతో విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేశారు.
- 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి టీడీపీ అభ్యర్థి అన్నపురెడ్డి అంజిరెడ్డిపై 21,918 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

మాచర్ల నియోజక వర్గంలో 2009 ఎన్నికల ముందు ఏ ఒక్కరూ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర లేదు. అయితే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా వరుసగా విజయం సాధించి మాచర్ల చరిత్రలో రికార్డు సృష్టించారు.

నియోజకవర్గ ప్రత్యేకతలు..



మాచర్ల పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో నిత్య కల్యాణం జరుగుతుంది. కారెంపూడి, మాచర్లలో పల్నాటి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. దుర్గి మండలంలో అడిగొప్పల గ్రామంలో నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవాలయం ప్రత్యేకత సంతరించుకుంది. అమ్మవారిని సందర్శించేందుకు భక్తులు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నారు. మొదట కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయగా, ఆ తరువాత చక్ర, పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారు. నాపరాయి పరిశ్రమకు ప్రసిద్ధి. ఫ్యాక్షన్ , నక్సల్స్‌కు గతంలో నిలయంగా ఉండేది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు, పవర్ హౌస్, నాగార్జున కొండ మీదుగా అనుపు, ఈ నియోజక వర్గానికి ప్రత్యేకతలు. నాగార్జున సాగర్ ప్రాంతంలోని విజయపురి సౌత్‌లో సాగర్‌మాత దేవాలయం ఉంది. విద్య పరంగా నియోజక వర్గంలో నాగార్జున సాగర్ అంతర్భాగమైన విజయపురిసౌత్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పేరుపొందిన ఏపీఆర్‌డిసి, ఏపీఆర్‌జెసి కళాశాలలున్నాయి. మాచర్ల పట్టణంలో ఎస్‌కెబిఆర్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, రెసిడెన్షియల్ ఐటితో పాటు అనేక విద్యా సంస్థలకు నిలయంగా ఉంది.

మండల వారీగా ఓటర్ల వివరాలు..

మాచర్ల రూరల్	44,834
మాచర్ల పట్టణంలో	46,690
వెల్దుర్తి	41,553
దుర్గి	41,866
రెంటచింతల	40,603
కారెంపూడి	46,858



సాగర్ మాత దేవాలయం



నాగార్జునసాగర్ పరిధిలోని నాగార్జునకొండ మ్యూజియం

ఓటర్ల వివరాలు..

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు **2,62,404**

మహిళలు **1,32,031**

పురుషులు **1,27,227**

థర్డ్ జెండర్ **22**



మాచర్ల నియోజకవర్గంలో 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు వివిధ పథకాలతో లబ్ధి పొందిన వారి వివరాలు

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.ల్లో)
వైఎస్సార్ పింఛను కానుక	6406240	72058.59
వైఎస్సార్ రైతు భరోసా	5238517	30985.29
జగనన్న అమ్మ ఒడి	4448865	26067.28
వైఎస్సార్ ఆసరా	7894169	19178.17
వైఎస్సార్ చేయూత	2639703	14129.12
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	2739976	8845.53
జగనన్న విద్యా దీవెన	2698728	10636.67
జగనన్న వసతి దీవెన	2517245	4275.76
వైఎస్సార్ నేతన్న నేస్తం	81783	788.50
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	10216410	3615.28
వైఎస్సార్ క్రాప్ ఇన్సూరెన్సు	4455651	6872.01
హౌసింగ్ (డీబీటీ)	2131564	9151.79
వైఎస్సార్ బీమా	103171	1848.70
జగనన్న తోడు (లోన్లు)	1531347	2470.25
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	1564997	971.28
వైఎస్సార్ కాపు నేస్తం	356143	1518.03
జగనన్న చేదోడు	330145	927.49
వైఎస్సార్ వాహనమిత్ర	274015	1041.03
వైఎస్సార్ సున్నా వడ్డీ పంటల రుణాలు	7387602	1834.55
వైఎస్సార్ కల్యాణ మస్తు	16668	125.50
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	439068	1257.04
పాస్టర్లు	28852	14.43
అర్చకులు	22622	11.31
వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ రైతులు	2273468	1965.42
వైఎస్సార్ మత్స్యకార భరోసా	243394	538.01
వైఎస్సార్ లా నేస్తం	5781	41.52
మొత్తం	6,60,46,124	22,1168.55
ఇతర పథకాలు		
జగనన్న గోరుముద్ద	4326782	20077
జగనన్న విద్యా కానుక	4740421	25236
హౌసింగ్	1298423	3495
హౌస్ సైట్	2377690	20709
రైస్ కార్డ్స్	15127344	15203
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	3570675	23723

అభివృద్ధి వివరాలు..

పనుల వివరాలు	పనుల సంఖ్య	రూ.కోట్లు
నేషనల్ హైవే రోడ్లు	3	814
సీఎండీ ద్వారా చేపట్టిన పనులు	20	2
పంచాయతీరాజ్ శాఖ ద్వారా పనులు	300	50
నాడు-నేడు ద్వారా స్కూళ్ల భవనాలు	226	72.11
పీహెచ్‌సీ భవనాల నిర్మాణాలు	13	10
కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు	2	5
జల మిషన్ పనులు	130	44
పంచాయతీ శాఖ ద్వారా జరిగిన పనులు	194	52.26
ఎంపీ లాడ్స్ ద్వారా పనులు	15	1.5
దేవదాయ శాఖ ద్వారా పనులు	21	7.83
గడప గడపకు మన ప్రభుత్వం పనులు	36	7.2
మేజర్ ఇరిగేషన్ పనులు	35	7.2
మైనర్ ఇరిగేషన్ పనులు	10	5
వైఎస్సార్ జలకళ.. బోర్లు, మోటార్లు	2000	40
హౌస్ సైట్స్ లెవలింగ్ పనులు	74	13
మార్కెట్ యార్డు అభివృద్ధి పనులు	2	4.5
జిల్లా పరిషత్ నిధుల పనులు	30	5
మాచర్ల మున్సిపాలిటీ పనులు	45	10.5
కరెంట్ అభివృద్ధి పనులు	12	12
9 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా	11	
మొత్తం	31.5063	209.56

మొత్తం డీబీటీ, నాన్ డీబీటీ పరిధిలో రూ.2,344.48 కోట్ల అభివృద్ధి, సంక్షేమం జరిగింది.

క్లుప్తంగా

ఘనంగా 13 వ వార్షికోత్సవ వేడుకలు



రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలోని బ్రహ్మయ్య బావి సెంటర్లో వేంచేసి ఉన్న విఘ్నేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి, షిరిడి సాయిబాబా, వెంకటేశ్వరస్వామి, నాభిశిల వార్ల మందిరం 13వ వార్షికోత్సవ వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ ఘండికోట విజయమోహన్ కుమార్ శర్మ నేతృత్వంలో పలువురు అర్చకులు ఉదయం నాభిశిలకు వేదస్వస్తి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, షిర్డిసాయిబాబా, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లకు పంచామృత అభిషేకాలు, శ్రీ అభయాంజనేయ స్వామి వారికి సహస్రనామార్చన, సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మాచవరం: గేదె పొడవడంతో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని రేగులగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తగరం పున్నమ్మ (41)కు కారంపూడి మండలం ఇనుపరాజుపల్లి గ్రామానికి చెందిన సైదులుతో వివాహం జరిగింది. పనుల నిమిత్తం నెల రోజుల క్రితం పుట్టిల్లు రేగులగడ్డ గ్రామానికి వచ్చారు. గత నెల 23న ఇంటి ముందు పైపుతో నీళ్ల చల్లుతుండగా గేదె వచ్చి పొడిచింది. దీంతో గాయాలవడంతో చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్ తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కుమారుడు మంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ అశోక్ తెలిపారు.

రామకృష్ణారెడ్డిని ఆశీర్వదించండి

పీఆర్కే తల్లి పిన్నెల్లి రాములమ్మ



కరపత్రం అందిస్తున్న పీఆర్కే తల్లి రాములమ్మ

కారెంపూడి: ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో పీఆర్కే తల్లి పిన్నెల్లి రాములమ్మ, చెల్లి జవ్వాజి నాగమణి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, ఎంపీపీ బొమ్మిన సావిత్రి, ఎంపీటీసీ కొంగర ఇందిరాదేవి, మహిళా కార్యకర్తలు ప్రతి గడపలో పర్యటించారు. గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, గ్రామ పార్టీ నాయకులు ఉన్నం గిరి, వెన్నపూసల బుల్లెబ్బాయి, జవ్వాజి బాలరాజు, మాచర్ల ఏడు కొండలు, మామిడి శేఖర్, అన్నారావు, నాదెండ్ల నాగేశ్వరరావులతో పాటు వైఎస్సార్‌సీపీ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి దోర్నాల సాంబిరెడ్డి, బొమ్మిన అల్లయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కోరె సత్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి



ఓటర్లను అభ్యర్థిస్తున్న యెనుముల మురళీధర్‌రెడ్డి

గురజాల : సంక్షేమ సారథికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలు వీరారెడ్డి, నగర పంచాయతి వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, మన్నెం ప్రసాద్, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య, కర్రా చినకోటేశ్వరరావు, కుక్కమూడి అనిల్‌కుమార్, కె గిరిబాబు, వి అమరారెడ్డి, బి ఇష్టకామిరెడ్డి, కందిమళ్ల శ్రీనివాసరావు, బండి రవికుమార్, సుభాని, తదితరులున్నారు.

పాము కాటు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు కలవల గోవిందు

దుర్గి: మండలంలోని మంగాపురంతండాకు చెందిన రమావత్ పద్మాబాయి బహిర్భూమికి వెళ్ళిన సమయంలో పొరపాటున పామును తొక్కటంతో పాము కాటుకు గురైంది. శనివారం విషయం తెలుసుకున్న బంధువులు హుటాహుటిన మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేటకు తరలించారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మాబాయిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసి బొంతా కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మోతీలాల్ నాయక్, కేతావత్ శ్రీను నాయక్, కోటా రాజు, ముని పాల్గొన్నారు.

7న నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

నాయీ బ్రాహ్మణనంద యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటూరి బాబ్జినంద



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: నాయీ బ్రాహ్మణల ఆత్మీయ సమావేశం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రహ్మణనంద యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటూరి బాబ్జినంద అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ముందుగా గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిరన్వహించారు. ఈ సందర్భంగా బాబ్జినంద మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులంతా మేమంతా సిద్ధమంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాల సంబంధించిన కరపత్రాన్ని నియోజక వర్గంలోని ప్రతి సెలూన్ షాపుకు, ప్రతి ఇంటికి వెళ్లే లా నాయి బ్రాహ్మణులు పని చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేము అడిగినవే కాకుండా అడగనివి కూడా చేసి చూపించారన్నారు. నాయిబ్రాహ్మణులంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా ఉంటామని, నియోజక వర్గంలోని నాయిబ్రాహ్మణులంతా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల నాయకులు వంగపాటి వాసు, కేతవరపు వెంకట్రావు, యడవలి శివలింగయ్య, కాసు గుంట రమేష్, నెమలికంటి బ్రహ్మం, నెమలికంటి సైదులు, మాచర్ల చెన్నకేశవులు, మొక్కరాల సాంబశివరావు, కేతవరపు అంజి, ఫిరంగి సత్యం పాల్గొన్నారు.

నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి

నరసరావుపేట పార్లమెంట్ వ్యయ పర్యవేక్షణ అధికారి సుమీత్ కుమార్



తంగెడ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న దృశ్యం

దాచేపల్లి: ఎన్నికల కోడ్ నేపథ్యంలో అక్రమాలు జరగకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని నరసరావుపేట పార్లమెంట్ వ్యయ పర్యవేక్షణ అధికారి సుమీత్ కుమార్ అన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం, నగదు రవాణ కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శనివారం మండలంలోని తంగెడ, పొందుగల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఆయన పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద తనిఖీల తీరును ఆయన స్వయంగా పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. చెక్‌పోస్టుల మీదుగా రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణంగా తనిఖీలు చేయాలని ఆయన ఆదేశించారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో సెబ్ ఇన్స్‌ఫెక్టర్ వినీల, అధికారులు శ్రీనివాసరావు, నర్సయ్య తదితరులున్నారు.

పీఆర్కేకు మద్దతుగా ఆర్యవైశ్యుల ప్రచారం



కారెంపూడి: వైఎస్సార్‌సీపీ ఆర్యవైశ్య సంఘ నాయకులు కారెంపూడిలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపు వద్దకు వెళ్లి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, చీతిరాల కోటేశ్వరరావు, గుండా శ్రీనివాసరావు, కరాలపాటి సుబ్బారావు,గుండా నరసింహారావు, సూరె అంకారావు, కొత్తా బ్రహ్మేశ్వరరావు, సూరె సుబ్రమణ్యం, వెలుగూరి శేషారావు, పొట్టుమూర్తి అమరలింగేశ్వరరావు, కలవల వెంకటేశ్వర్లు, చలంచర్ల సత్యనారాయణ, కపలవాయి బాపనయ్య, మారం వెంకటేశ్వర్లు, పోలా శ్రీను. కొత్తమాసు పాండు, జెడ్పీటీసీ షేక్ షఫీ, మండల పార్టీ నాయకులు బొమ్మిన అల్లయ్య, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అక్బర్, రమావతు తేజానాయక్, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, చల్లా ప్రసాద్ పాల్గొన్నారు.